★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**CHRISTAVANAADU**
Telugu Fortnightly, REGD. NEWS PAPER

Head Office : FLAT NO. 208, RAMYA RESIDENCY AMBEDKAR NAGAR, ARILOVA, VISAKHAPATNAM-530 040 ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.

Published from VISAKHAPATNAM సంపుటి : 6 సంచిక : 11 ఎడిటర్ : వై.కనకరాజు 2012 మార్చి 1-15 పేజీలు : 8 ₹ : 5


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు



పరమాత్మను తెలుసుకొనేందుకు మార్గము వాక్యమే. ఆప్తులు చెప్పేదే వాక్యము. ఉన్నది ఉన్నట్లు చెప్పేవారే ఆప్తులు, అంటే పక్షపాతం లేకుండా చెప్పేవారే
**- కందాడై రామానుజా చార్యులు**
ప్రముఖ హైందవ పండితులు




చనిపోయిన వ్యక్తి తనకు చేయబడుతున్నవి ఎలా ఎరుగలేడో అలాగే ఆధ్యాత్మికంగా చనిపోయిన వారు తమ అవిధేయత, పాపములను గుర్తించలేరు.
**- డా.దేవసహాయం దండల**
స్పందన, విజయవాడ



అందంగా లేదని అమ్మని, కోపంగా ఉన్నాడని నాన్నని ఎవరైనా వదిలేసుకుంటారా.
- రవితేజ, నిప్పు సినిమాలో

# పూజార్హుడు





***★ ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది.***

ఆస్తికులు (దేవుడున్నాడని నమ్మువారు) కానీండి, క్రైస్తవులు కానీండి 'దేవుని నమ్మినవారు' పూజింపవలసింది కేవలం దేవున్ని, ఆయన నామాన్ని మాత్రమే. లోకంలో అనేకులు దేవున్ని పూజించుటకు బదులు మనుష్యులలో ఘనులైన వారిని పూజించుట చూస్తున్నాము. అలా పూజింపబడువారు పూజార్హులా అని ఆలోచిస్తే వారెప్పటికిని పూజార్హులు కానేరరు. దేవునితో ఎవరు సమానులు కారు. చరాచర సృష్టిని చేసి తన మహిమాబలాతిశయజ్ఞానంతో పరిభ్రమింపచేసి, విశ్వంలో గల ఎటువంటి పదార్థం వలన నశింపకుండునట్లు కాచి, కాపాడుతున్న దేవునితో ఎవరు సమానులు కాగలరు? ఆలోచించండి! మనం ఎవరిని ఆయనతో సమానునిగా చేయగలం? దేవుని శక్తి నెరిగిన వారెవరూ అలా చేయుటకు సాహసించలేరు. మానవులలో ప్రసిద్ధి చెందినవారు గౌరవింప దగినవారు. వారు బ్రతుకుకాలంలో చూపిన మంచి నడత వారిని సన్మానానికి పాత్రులనుగా చేస్తుంది. వారిని తోటివారిచే సన్మానింపదగిన వారిగా మారుస్తుంది. ఇందులో ఎటువంటి సందేహ మక్కరలేదు. మనలో అనేకులు వారు చూపిన, చేసిన వాటివైపు ఆకర్షించబడి, వారిని అనుకరించే వారిగా ఉండుటకు ఇష్టపడ్తారు. అలా మానవులందరూ మంచి మార్గాన నడవాలన్నదే దేవుని సంకల్పం. అందుకే దేవుడు అలాంటి వారిని భూమిపై గొప్పగా జీవింపజేస్తారు. వారికి ఘనత కలుగజేస్తారు. అలాంటి ఘనత పొందిన వారిలో ప్రభువైన యేసుక్రీస్తు అగ్రగణ్యులుగా మనకు కనబడతారు. ప్రపంచంలో కాలాన్ని లెక్కించుటకు ఆయన 'శకాన్ని' వాడుట మనకు తెలుసు. చరిత్ర, కాలాన్ని లెక్కించుటకు ఆయనే మధ్యవర్తి. ఆయనకు ముందు సం॥లను 'క్రీస్తు పూర్వమని', ఆయన జన్మించిన తరువాత సం॥లను 'క్రీస్తు శకమని' లెక్కించుట జగద్విదితం. ఆయన శకపురుషుడు, అద్వితీయుడు (ద్వితీయుడు లేనటువంటివారు) ఒకే ఒక్కరు. అటువంటి స్థానం ఇప్పుడు మరెవరికి ఇచ్చుటకు వీలుకాదు. ఇచ్చుటకు ప్రపంచ మేధావులు ఆలోచన చేసినా అది కుదిరే పనికాదు. యేసుక్రీస్తుకు అంతటి ఘనత కలుగుటకు కారణం మనందరి తండ్రియైన పరలోకపు దేవుడు. మనుష్యులు ఆయనను 'శకపురుషునిగా' ఎలక్షను ద్వారా ఎన్నుకోలేదు. శకపురుషునిగా ఎన్నుకొనుటకు కొందరి ఘనులమధ్య పోటీ నిర్ణయిస్తే అది ప్రపంచయుద్ధానికే దారితీస్తుందేమో? ఎందుకంటే ప్రపంచంలో అనేక మతాలు.. జాతులు, ఒకరంటే ఒకరికి పడదు. అందువల్ల ఒకరిపై ఒకరికి ద్వేషంపెరిగి, 'శకపురుషుడుగా', ఒకరు మావాడంటే ఇంకొకరు మావాడే కావాలని యుద్ధాలు చేయుటకు వెనుకాడని రోజులివి.

యేసుక్రీస్తు భూమిపై సామాన్యునిగా పుట్టి, అసామాన్యునిగా జీవించినట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. దేవుడు ఆయనపై అపారప్రేమను కనపర్చినట్లు ఆస్తికులు బైబిలునందు గల ఆయనచరిత్రను చదివితే

2లో..

# దేవుడి పాలనే?!




విశ్వాధిపతి దేవుడు. విశ్వపాలకుడు దేవుడు. ఇది మనబోటి ఆధ్యాత్మికులందరి నమ్మకం! దేవుడే పాలిస్తే ఇన్ని అక్రమాలు, అన్యాయాలు ఎందుకు జరుగుతున్నాయన్నది దేవుని నమ్మని వారి ప్రశ్న. ఈ ప్రశ్న దేవుని నమ్మిన కొందర్లోనూ ఉందన్నది నిజం! మన దేశం, మన రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అనేక సంగతులను విశ్లేషించి చూస్తే.. దేవుని పాలన జరుగుతుందని గమనించొచ్చు. **లోకాన అమలౌతుంది.. దేవుని చట్టం. దానికెవరూ అతీతులుకారు.. కాలేరు.** ఇది మా నమ్మకమే కాదు, ఆధ్యాత్మికులందరూ చెప్పేదే.

మన వరకు చూసుకుంటే దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖరరెడ్డి పాలనను దేవుడి పాలనగా భావించేవారెందరో! అందుకేనేమో ఆయన మరణాంతరం వెలుగు చూస్తున్న 'సంగతులను' బట్టి పాలకప్రతిపక్ష పార్టీల్లో కొందరు 'దేవుడి పాలన' అంటూ ఎకసెక్కెంగా మాట్లాడుటా వింటున్నాం. అందువల్లే ఇక్కడ మేం కూడా ఆయన ఫొటోనే వేసాం. అయితే, 'క్రైస్తవనాడు' విశ్లేషణ కేవలం ఆయనకే సంబంధించినది కాదు. మా వివరణ ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ తదితర అన్ని కోణాలను స్పృశిస్తుంది. చదవండి... చదివించండి.. వీలున్నంతమట్టుకు అందరితోను పంచుకోమని పాఠకులను సవినయంగా కోరుతున్నాం. మరికొంత వచ్చేనెల్లో... *- బ్రదర్ వై.కనకరాజు*

NORTH EAST WEST SOUTH

# ఉప ఎన్నికల హోరు



అహంకారధోరణితో ఉన్న జగన్‌ను నమ్మితే రాష్ట్రం నాశనమే: బొత్స



టీఆర్ఎస్ తప్పక గెలుస్తుందని నమ్మకాన్ని వ్యక్తంచేస్తున్న కెసీఆర్



అధికార దాహంతో ఉన్న చంద్రబాబు, జగన్ : లగడపాటి




ఈ ఉప ఎన్నికల్లో ప్రజలు కేసిఆర్‌కు బుద్ధి చెప్పాలి: మోత్కుపల్లి



తెలంగాణ ఉద్యమం కేసీఆర్ సొంతం కాదు : జేపీ

**అన్ని పార్టీలవారు డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నది ఎన్నికల నిఘా సంఘం. అరికట్టడానికి తగు చర్యలు చేపట్టామని వెల్లడి చేసింది.**

# మరణించిన కాలేశ్వర్‌బాబా



- **మరణంపై సందేహాలు?**
- **కోట్ల రూపాయల ఇన్సూరెన్సు?**
- **ఇప్పటివరకు చేసిన, చేయనున్న సేవలు ఇక సాగవా?**
- **ఆశ్రమ నిర్వహణ ఇక ఎవరి పరం?**

పై విధమైన ప్రశ్నలు పెనుగొండలో ఆయన భక్తుల్లోనూ ఇతరుల్లోనూ చర్చల్లో నానుతున్నాయి. చనిపోయేంతవరకు అనారోగ్య విషయాన్ని దాచేందుకు కారణమేంటో చెప్పేవారే కరువయ్యారు. దేశవిదేశాల్లో భక్తులను సంపాదించుకొని ప్రజలకు అనేక రకాల సేవ చేసిన కాళేశ్వర్ బాబా వ్యాధులతో చిన్న వయస్సులోనే చనిపోవడాన్ని ఆయన భక్తులు జీర్ణించుకోలేకున్నారు. ఆయనకు భార్య మూడేళ్ల పాప ఉన్నారు.

బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపల్ డా. సత్యవేదసాగర్ ముఖ్యప్రసంగీకునిగా విశాఖలో 'ఐక్య క్రైస్తవ సభలు' 2
'క్రైస్తవనాడు' పాఠకులకోమాట! 5
ఇది 'క్రైస్తవనాడు' నైజం! ముమ్మాటికది నిజం!! 6
'క్రైస్తవనాడు' అక్షరం... దేవుని ఆయుధం!
ఆ ప్రవక్త ఎవరు?
వారు పంచిరి - వీరు ఉంచిరి 7
క్రీస్తును గూర్చిన ప్రవచన నెరవేర్పులు
పిల్లలు పాపులు కారు 8
థెస్సలొనీకయులకు...
ఆధారాలు లేకుంటే దేవున్ని నమ్మరా?!
'ఇంటర్నెట్' బోధకులు...ఇది గ్రహించాలి!

<u>లోకోక్తులు :</u> ● చెమటోడ్చి సాధించిన ఫలితం ముందు సర్వసౌఖ్యాలూ దిగదుడుపే.
● అన్నీ తెలుసు అనుకోవడం పొరపాటు. తెలుసోవలసింది ఇంకా ఉంటూనే ఉంటుంది.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

***(మొదటిపేజీ తరువాయి...)*** సుళువుగా గ్రహింపగలరు. దేవుని జ్ఞాన గ్రంథమైన బైబిలునందు ఆయన గూర్చి దేవుని కుమారునిగా వ్రాయబడింది. అది లోకంలో అనేకుల (క్రైస్తవుల)చే నమ్మబడింది. పరిశీలించి బైబిలు చదివి గ్రహించిన వారెవరైనా ఆయనను దేవుని కుమారునిగా అంగీకరించుటకు ఇష్టపడుదురు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడిన కొన్ని వచనాలు చూసి గ్రహిస్తే ఆయన 'పూజార్హుడు'అని సులువుగానే గ్రహించొచ్చు.

★ ***నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని(తండ్రియైన దేవుని) చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితిని.***

పై మాట యేసుక్రీస్తు భూమిపై జీవించుకాలంలో పలికినది. పలికిన మాట నెరవేర్చుకొనుటకు ఆయన చూపిన సహనం, ప్రేమ, దయ మరువరానిది. దైవత్వాన్ని మానవత్వంలో చూపిన ఘనుడాయన. దేవుని గుణగణాలను మానవ శరీరంలో నెరవేర్చి చూపుట బహుకష్టం. దేవుడు అన్నిచోట్ల ఏకకాలంలో ఉండ సమర్థుడు. అందువల్లే ఆధ్యాత్మికులు దేవుని సర్వాంతర్యామి అంటారు. మనిషి ఒక్కచోటనే ఉండగలడు. అటువంటి శరీరాన్ని ధరించిన యేసుక్రీస్తు దేవుని ఉన్నతత్వాన్ని ఆ శరీరంలో తన బ్రతుకులో చూపించారు. ఇది అమోఘమైన సంగతి. ఆ విధాన అప్పటి ప్రజలను ఆశ్చర్య చకితులను చేసారు. అది ఇప్పటివారికీ ఆశ్చర్యమే! ఇది ఎవరూ కాదనలేని ఆధ్యాత్మిక, సామాజిక సత్యం. భూమిపై జీవించునపుడు ఆయన దేవుని యందు ఎంత భయభక్తులు కలిగియున్నారో తెలుసుకొనుటకు ఆయన మరణాన్ని జయించిలేచిన తరువాత వ్రాయబడిన మరొక లేఖనంచూస్తే...


★ ***శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను, కన్నీళ్లతోను తన్ను మరణము నుండి రక్షింపగలవానికి(దేవునికి) ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన(యేసుక్రీస్తు) అంగీకరింపబడెను.***

పై వాక్యాన్ని చదివారు, ఆలోచించండి! మనుష్యులు దేవుని యందు భయభక్తులు కలిగి ఉంటున్నారా? మనకై మనం అలాంటి సాక్ష్యం కలిగి జీవించగలుగుతున్నామా? ఇంతవరకూ లోకంలో ఘనులెవరైనా అలాంటి జీవిత సాక్ష్యం కలిగి ఉన్నారా అని వెతికితే చరిత్రలో ఎవరూ లేరన్నది సత్యదూరం కాదు. చరిత్రలో ఘనులైన అందరూ రక్తసిక్త జీవితాలతో సంబంధాలు కలిగినవారే. యేసులాంటి జీవన విధానం కొంతవరకు కలిగిన వ్యక్తిగా మన దేశానికి చెందిన గాంధీజీ అని చెప్పొచ్చు. మన దేశానికి దేవుడిచ్చిన బహుమానమే గాంధీ జీవితం. ప్రభువైన యేసుక్రీస్తుకు సాదృశ్యం. అయినాసరే గాంధీజీ జీవనవిధానాన్ని యేసుక్రీస్తు జీవనవిధానంతో సరిపోల్చలేం. గాంధీజీయే కాదుగాని అలా ఎవరూ జీవించలేరన్నది అతిశయోక్తికాదు. యేసు పలికిన ఓ మాట గాంధీజీ పలికిన మాటగా మనదేశంలో బహుళ ప్రాచుర్యం పొందింది. అదేదనగా 'ఎవరైనా నీ కుడి చెంపపై కొడితే ఎడమ చెంప చూపమన్నది'. ఇది గాంధీ చెప్పినట్లు మనదేశంలో అనేకులు భావిస్తారు. నిజానికి ఆ మాట ప్రభువైన యేసుక్రీస్తు పలికినదని మరోసారి గుర్తుచేస్తున్నా! అటువంటి అనేక మాటలు అనగా దేవుని ప్రేమతత్వాన్ని తెలిపేవి తన బ్రతుకుకాలంలో చూపి లోకానికి యేసుక్రీస్తు మార్గదర్శకులైనారు. శరీర కోరికలను బట్టి జీవించు వారు దైవతత్వమైన ఆత్మతత్వాన్ని అర్ధంచేసుకొనుట బహుకష్టం. గ్రహించువారందరూ ఆచరిస్తే ఈ లోకమే పరలోకం అయ్యేది. అలా బ్రతుకుటకు అనేకులు ఇష్టపడక తమ శరీరాశలు, నేత్రాశలు, జీవపు డంబాలు, నెరవేర్చు కొనుటచే ఈ లోకం అశాంతికి గురౌ తుందనుటకు సందేహపడనక్కరలేదు.

★ ***ఆత్మానుసారముగా నడుచుకొనుడి. అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు.***

ఆత్మయే జీవింపజేస్తుందని, ఆత్మలేకపోతే శరీరం మృతమని, అదే మరణమని ఆస్తికుల నమ్మకం. ఆత్మానుసారముగా జీవించువారు ఎలా ఉండాలో తెలియజేస్తూ వ్రాయబడిన వాక్యం పరిశుద్ధ గ్రంథం నుండి.... ***మనం ఆత్మను అనుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందుము. ఒకరినొకరము వివాదము రేపకను, ఒకరి యందొకరము అసూయ పడకను వృథాగా అతిశయ పడకను ఉందము.***

పై మాటలలో గల సత్యం గ్రహించి ఆచరిస్తే మానవులు అందరూ మహనీయులే అయ్యేవారు. యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలో పై వాక్య భావాన్ని సంపూర్ణంగా తన శరీరమందు నెరవేర్చినట్లు బైబిలు చదివి గ్రహించువారికి సుళువుగా తెలుస్తుంది. అందు కారణంచే ఆయన 'పూజార్హుడు'. ఆయనతో ఎవరు సమానులు కాగలరు? ఎవరిని మనం




సమానులనుగా చేయుగలం? ఆలోచించండి! అన్ని నామాలకంటే పైనామం ఆయనకియ్యబడిందని బైబిల్లో మనమనేకసార్లు చదువుతాం.. వింటుంటాము.. ఒప్పుకుంటాము. మరి అలా ఒప్పుకున్న క్రైస్తవులే మనలో అనేకులను ఆయనతో సమానం చేయుట చూడగలుగుతున్నాం. వారినే పూజిస్తూ (అనేకసార్లు తలవడము, వారు మాత్రమే వీరి అవసరాలు తీర్చగలరని వారిని ఘనపరచడం, వారిని గూర్చే రోజులో ఎక్కువసార్లు పలుకడము ఇటువంటివెన్నో పూజించుట క్రిందకు వస్తాయి) ప్రభువైన యేసుక్రీస్తుతో సమానులునుగా వారికి తెలియకుండానే చేస్తున్నారు. అవునో కాదో మీరే చెప్పండి!

***క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను, దురాశలతోను సిలువవేసి యున్నారు.***

పై వాక్యం నెరవేర్చుటకు ఇష్టపడుచు ఆమాట వ్రాసిన అపొస్తలుడైన పౌలువలే తమ శరీరాలను నలగగొట్టుకుంటూ జీవిస్తే చాలు. మనల్ని బట్టి ఆయన నామం ఘనపరచబడుతుంది. అలాంటివారు ఆయనను ప్రకటిస్తూ (క్రీస్తుని నమ్మని వారికి, క్రైస్తవులకుకాదు). బయలు వెళ్ళితే ప్రపంచమంతా ఆయన నామం పూజింపబడుతుంది. 'పూజార్హుడు' ఆయన మాత్రమే అని తలంచువారు ఆయనను ప్రకటింపబద్దులై యున్నారు. ఆయన క్రైస్తవులమైన మనకు చెయ్యమన్న 'పని' ఇదొక్కటే. ఆ పనిని మన బ్రతుకుకాలంలో సక్రమంగానెరవేర్చి ప్రభువిచ్చు 'జీతం' పొందిన వారిగా ఉండాలి. మన తరువాతి తరాలలో గుర్తింపబడుటకు ఇష్టపడాలి. మన హృదయాలలో పూర్తిగా నిండి ఉండవలసిన వారు యేసుక్రీస్తు మాత్రమే. వేరెవ్వరూ కారాదు. ఆయన చేసిన కార్యం మరెవ్వరూ చేయలేనిది. ఆయన ***మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు*** అని బైబిలు ఘంటాపథంగా చెబుతుంది. అందువలన ఆయన మాత్రమే 'పూజార్హుడు'.ఇది మన మరణాంతరం గుర్తుంచుకొని ప్రకటించాల్సిన అపూర్వమైన సంగతి. అట్టి వారికి మాత్రమే వర్తించే బైబిల్లోగల మరోమాట ... ***యేసురక్తం ప్రతిపాపములనుండి మనలను పవిత్రులునుగా చేయును.*** ఆయన రక్తం వలన పవిత్రులమవుతున్న మనలో ఎవరూ ఆయనతో సమానులంకామన్నది మరోసారి చెబుతున్నా. ఇంత చెప్పినా మా బోధకుల్నే, మా నాయకుల్నే యేసుకంటే ఎక్కువగా తలచుకొంటామని ఎవరైనా అనుకుంటే అదివారి అవిధేయతే కాగలదు. అలా తలచుట ఎంతో ఆశ్చర్యం, మరెంతో బాధాకరం. క్రైస్తవులు ఆయనను ప్రకటిస్తూ జీవితాలను భూమిపై ముగించి ఆయన సన్నిధికి చేరుటకే పిలువబడ్డారు. ఆయన మనల్ని పిలిచిన పిలుపును గుర్తించి, గౌరవించి నెరవేరుద్దాం. ఆ 'పూజార్హున్ని' అందరిచే పూజించేవారిగా మలుద్దాం. ఆయన మానవాళికై చేసిన కార్యాలు ప్రకటిద్దాం! అట్లు వీలుకానివారు ప్రకటించు అనేకులకు సహకరిస్తారని నమ్ముతున్నాము. యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానాలే సువార్త. ఆ సువార్తను ప్రకటిస్తూ మనవలే అందరూ వారి మరణాంతరం ఆయన సన్నిధికి చేరేట్లు చేయాలి. నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించుమన్న ప్రభువు ఆజ్ఞనునెరవేర్చుటంటే అదే. క్రైస్తవలక్ష్యమదే. యేసుక్రీస్తును నమ్ముట కులం, జాతి, మతం(దేవునికివేవీలేవు) మారుట కాదు. వారి మనసు మారుటేనన్నది బలంగా ప్రకటించాలి.

**బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపల్ డా. సత్యవేదసాగర్ ముఖ్యప్రసంగీకునిగా విశాఖలో**

# ఐక్య క్రైస్తవ సభలు



**విశాఖ:** బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు, మాజీ విద్యార్థులు ఆరిలోవలో సభలను ఏర్పాటు చేసారు. ఈ యూనివర్సిటీ వ్యవస్థాపకులు పిడి సుందర్రావు అన్నది క్రైస్తవులకు తెలిసిందే. ఈ సభలకు సత్యవేదసాగర్ ముఖ్యప్రసంగీకునిగా వచ్చారు. ఈయన పిడిసుందర్రావు విద్యార్ధి మరియు పశ్చిమగోదావరి ప్రాంత మాజీ ప్రిన్సిపల్‌గా ఉండేవారని తెలుస్తోంది. ఈయనకు డాక్టరేట్ కూడా ఇచ్చింది ఆ యూనివర్సిటీనే. ఈ మధ్యే విడిపోయారు. బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని వారితో ఈయనకున్న పరిచయాన్ని బట్టి ఆయా ప్రాంతాల్లో నిర్వహించే సభల్లో బోధించేందుకు వెళ్తున్నారు. ఇది కొన్ని చోట్ల విభేదాలను రేపుతున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు జయశాలి అంటూ పిడి సుందర్రావ్‌ను పొగడే డా.సత్యవేదసాగర్ ఇప్పుడు తన 'మాటల్లో' పిడిసుందర్రావ్‌ను గురించి కనీసం చెప్పకపోవుటను కొందరు తప్పుపడుతున్నారు. ఈయన నేర్చుకొన్నప్పుడు, ఈయన ఉన్నచోట బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ తరపున సేవచేసేందుకు ప్రతి నెల తగినంత జీతం పిడి సుందర్రావు ఇచ్చేవారనీ కొందరు విద్యార్థులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఏదేమైనా నేర్చుకున్నవారు, నేర్పేవారు సామరస్యంగా ఉంటూ దేవుని సేవచేయుటే మేలన్నది అత్యధికుల మాట. రాబోవు రోజుల్లో ఈ విషయమై ఇంకెలాంటి వివాదాలొస్తాయోనన్న అనుమానం వెలిబుచ్చేవారూ లేకపోలేదు. ఏం జరగనుందో చూడాల్సిందే!

# యుగయుగముల దేవా- చేకొనుమివే నా నీరాజనాలు

**ప్రభాత వేళ - నీ స్వరూప దర్శనంగాంచి**
**మస్తిష్కమెల్ల - నీ కృపాతిశయమై అలరించె**
**మధ్యాహ్నపు వేళ - నీ స్తోత్రగానాలు నేసల్ప**
**ఆంతర్యాన జ్ఞానమే - అంతరంగాన నెమ్మదే సంప్రాప్తించె**
**సంధ్యవేళ - నీ స్నేహమాధుర్యంతో-నేతరయించి ప్రార్థింప**
**నీ కటాక్ష వీక్షణాలు - నన్ను పరిక్షించి చూచి నీ ప్రేమబడిని నన్నుదాచె**
**నిశీధివేళ - నిశ్శబ్దాన - ముకులిత హస్తముతో నిన్నుగొలువ**
**నిర్మలాత్మనొంది - రక్షణానంద పారవశ్యములో మునిగి తేలియాడెద**
**జీవితమంత వెంబడించి - నీ స్తుతిగానాలు నే పాడుచు**
**పర్వత శిఖరాలు వెదకినా**
**అగాధలోయలన్ని వెదకినా**
**దిశదశలన్ని కలయ జూచినా**
**పరిపూర్ణ సౌదర్యముగల యెహోవా**
**నీ అనుదిన వాత్సల్యతే! నీ నిత్యకృపయే**
**అడుగడుగున కానవచ్చెనయ్యా! నీవు తప్ప మాకెవరు దిక్కు?**
**యుగయుగములకు మాదేవుడవునీవే**
**చేకొనుమివే నా నీరాజనాలు.**



**సహోదరి వివేకవతి. జో**
**విజయనగరం**

సవరణ: ఫిబ్రవరి 16-29 'క్రైస్తవనాడు' మొదటి పేజీలో 'జీవన్‌ధార మెడికల్ స్టోర్స్'కు సంబందించిన ప్రచురణలో 1000లకు బదులు 7000ల మందులు 300లకే అని వచ్చింది. పాఠకులిది గమనించాలని కోరుతున్నాం. -ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక : 11 2012 మార్చి 1-15

# అభివృద్ధి



'అభివృద్ధి' అందరూ కోరేదే! కానీ అందర్లోనూ కన్పడదు. మన చుట్టూ కన్పడే ప్రతీ జీవి దినదినానికి ఎదుగుట మనలో ప్రతీ ఒక్కరూ చూడగలుగుతున్నారు. అది చెట్టైనా లేక కుక్కైనా! వాటిని గురించి మాట్లాడుతు అవెలా ఎదిగి అభివృద్ధిని కనబరుస్తున్నాయో కూడా చర్చించగలుగుతున్నారు. ఇక పాలకులైతే తమను గెలిపిస్తే చాలు, మీ జీవితాల అభివృద్ధికి అవసరమయ్యే అన్ని చర్యలూ తీసుకుంటామన్న వాగ్దానాలు చేస్తుంటారు. ప్రజలూ అభివృద్ధినే కోరుతారు. ఆ తర్వాత షరామామూలే! మళ్లీ, మళ్లీ వస్తూనే ఉంటాయి ఎన్నికలు. ప్రజల్లో అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే. బీదలు బీదల్లానే ఉంటున్నారు. మధ్యతరగతి వాళ్లు మధ్యతరగతి వాళ్లానే మిగిలిపోతున్నారు. 'అభివృద్ధి' తేటతెల్లంగా కన్పడేది మాత్రం అత్యధిక శాతం రాజకీయ నాయకుల్లోను, బడా వ్యాపారవేత్తల్లోనేననుట అబద్దం కాదు. 'అభివృద్ధి' మంత్రం జపిస్తే అభివృద్ధి జరగదు. 'అభివృద్ధి' కన్పడాలంటే చిత్తశుద్ధి కలిగి కార్యాచరణ చేపట్టాలి. అందు అందరూ భాగస్వాములవాలి. ఏ ఒక్కరో ఏదో చేసి తమను అభివృద్ధి పరుస్తారనుకొనుట కంటే, ఎవరికి వారు తమకు తామే అందుకు అంకురార్పణ చేసుకోవాలి. నేడు నాటిన విత్తనం మొక్కగా.. వ్రానుగా అభివృద్ధి చెంది, ఫలించి, తరతరాలు పోషించే స్థితి కన్పరుస్తుంది. అలాగే మనమీనాడు ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రతీ పని మనల్నేకాదు గాని మన తరాలను కూడా సుసంపన్నం చేయగలదు. లోకానికి ఓ సాక్ష్యంగా చూపగలదు. ఇందు రాజూ పేద తారతమ్యం లేదు. గొప్పా, బీద తేడాలసలే లేవు. 'అభివృద్ధి' ముందు మనలోనే మొదలవాలి. అది అందరికీ చెప్పుకొనేదిగా కాకుండా, తేటగా కన్పడేదిగా ఉండాలి. ఇది బైబిల్ చెప్పింది.

**★ నీ 'అభివృద్ధి' అందరికి తేటగా కనబడు నిమిత్తము....**

బైబిల్లో దేవుని మాటగా కన్పడి, ఆయన ఉద్దేశాన్ని బయల్పరచే ఈ సత్యవాక్యము లోకానికి మార్గదర్శి. దాన్ని ఆచరణలో చూపేవారు.. తాము వెలుగుతూ లోకానికి వెలుగై మరనేకుల్ని వెలిగించగలరు.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 91



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

**★ భూమిని కలుగజేసినవాడను నేనే దాని మీదనున్న నరులను నేనే సృజించితిని
నా చేతులు ఆకాశములను విశాలపరచెను
వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞ ఇచ్చితిని.**

సృష్టిని గూర్చి ఉత్పన్నమౌతున్న అనేక ప్రశ్నలకు పై బైబిల్ వాక్యమే జవాబు. ఆశ్చర్యం కలుగుతుందా? దేవుని దగ్గర జవాబు లేని ప్రశ్నలు లేవు. ప్రశ్నలేంటో ఒకసారి చూడండి!

**1. ఈ విశ్వంలో నరుని జీవం భూమ్మీదే ఎందుకు సాధ్యపడుతుంది?**

**2. ఇతర గ్రహాల్లో నరుని ఉనికి సాధ్యపడదా?**

**3. ఇంత విశాలమైన విశ్వం ఎలా ఏర్పడింది?**

**4. విశ్వంలో ఉన్న ప్రతీది ఎందుకు గతి తప్పడం లేదు?**

ఇలా చెప్పుకుంటూ పోతే ఇటువంటి ప్రశ్నలకు ఒక పుస్తకమే వ్రాయొచ్చు.

క్రైస్తవులకైతే దేవుని గొప్పతన్నాన్ని తెలుసుకొనుటకు పై వాక్యం చాలన్నది నా నమ్మకం. ఆ వాక్యంలో ఎన్ని ప్రశ్నలు పుట్టినా, వాటికి జవాబులు దేవుడు చాలా సుళువు గానే బైబిల్లో వ్రాయించారు. ఎందుకంటే ఈ లోకాన్ని, సమస్త సృష్టిని కలిగించినది ఆయనే కాబట్టి. పై ప్రశ్నలకు దేవుడు బయల్పరచిన జవాబులు వివరిస్తున్నా చదవండి... దేవుని మహిమను గూర్చి మరింత బలంగా ప్రకటించండి. దేవుడు వాక్యభాగ ప్రారంభంలో.. **'భూమిని కలుగజేసినవాడను నేనే'** అని కచ్చితంగా చెబుతున్నారు. ఈ సృష్టిలో వస్తువులు, జీవులు మొదలైనవి వాటంతటవే కలుగలేదని అర్థమౌతుంది.

**★ దాని మీదనున్న నరులను నేనే సృజించితిని**

ఈ వాక్యం బట్టి నరులను భూమ్మీదే సృజించారని దృఢపర్చబడింది. అంటే వేరే గ్రహాల్లో మనుష్యుల ఉనికి గాని, భూమ్మీద ఉన్న నరులు వేరే గ్రహాల్లో ఇవే శరీరాలతో నివసించుట అసాధ్యమని గ్రహించాలి. వేరే గ్రహాల్లో మనుష్యులు నివసించుటకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. పై వాక్య వివరణ వారి ప్రయత్నాలను వ్యర్థపరుస్తుంది. అలాగే నరులను కూడా దేవుడే సృష్టించారని సుస్పష్టంగా చెబుతున్నారు. ఆ మాట వేరే జీవినుండి పరిణామం పొందారన్న వాదనను కూడా కొట్టిపడేసింది. నరులనే గాక సమస్త సృష్టిని ఆయనే చేసారని బైబిల్లో వ్రాయబడింది. దాన్ని నమ్ముటకు ఋజువులుగా మరనేక వచనాలు బైబిల్లో కనబడతాయి.

**★ నా చేతులు ఆకాశములను విశాలపరచెను వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞ ఇచ్చితిని.**

ఏదైనా ఒక వస్తువు మన వశం చేసుకొని దానికి దిశా నిర్దేశాలను ఏర్పరచాలంటే ముందుగా దాని కోసం తెలుసుకోవాలి. లేక మనం సృజించాలి. అలాగే దేవుడు విశ్వాన్ని సృజించారుగాబట్టి అందున్న సర్వ సమూహమునకు ఆయన ఆజ్ఞఇచ్చి క్రమం తప్పకుండా దిశానిర్దేశాలతో నడుపుతున్నారు. ఒకవేళ క్రమం తప్పితే విశ్వమంతా సర్వనాశనమౌతుందని నేడు పరిశోధనలు చేస్తున్నవారే చెబుతున్నారు. అందుకే ఆయన ఆజ్ఞలతో విశాలపరచి ఏలుతున్నారు. ఇప్పుడాలోచించండి. పై చిన్న వాక్యాలలో ఎంత వివరణ ఉందో ఇంకా తెలుసుకొంటే మనకాశ్చర్యకలుగక మానదు. ఇతరులను అది నిరుత్తరులను గావించకా మానదు. అందువల్ల మనందరం బైబిలును ప్రతి దినం వీలున్నంత మట్టుకు పరిశీలించి చదవాలి. పరిశోధించి దైవచిత్తాన్ని ఎరగాలి. ఆ చిత్తాన్ని అందరితోను పంచుకొనుటకు ప్రయత్నించాలి. బైబిలును పరిశోధిస్తూ తద్వారా మరనేక విషయాలను అన్వేషిస్తూ ముందుకు సాగాలి. ఆయన మహిమను ప్రకటించాలని మరోసారి తెలియజేస్తూ ఈ పరిచర్య కోసం మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోమని కోరుతున్నా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

***Head Office :*** Flat No. 208, Ramya Residency Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040 Andhra Pradesh, India. **9490266640, 9346960601**
***Branches :*** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

'క్రైస్తవనాడు'లో ఈ జనవరి నుంచి ప్రత్యేకంగా కన్పించేట్లు మొదటి పేజీలో కొందరి మాటలు ఇస్తున్నాం. అందు సినిమాలకు సంబంధించినవీ ఉన్నాయి. ఏ మాటలైనా ఆధ్యాత్మికతను బలపరిచేవిగానే ఉంటాయి. అయితే కొందరు వాటిని సహింపలేకున్నారు. సినిమాలకు సంబంధించినవి ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. 'క్రైస్తవనాడు' ఏం చేసినా, చెప్పినా అవి మన ఆధ్యాత్మిక జీవితాన్ని కట్టేవిగానే ఉంటాయిగాని పడగొట్టేవిగా ఉండవన్నది ఎరగాలి. అలా ఎందుకిస్తున్నాం అన్నదానికి వివరణ రాబోవు ప్రత్యేక 'క్రైస్తవనాడు' పేపర్లో చదువగలరు. అంతవరకు కాస్త వేచి ఉండాలని కోరుతున్నాం.

'క్రైస్తవనాడు' అక్షరం తప్పచేయ్యదు. ఆత్మలను మరింత వెలిగించుటకు ఓ కారణమౌతుందన్నది నేనిస్తున్న భరోసా! దేవుని వాక్యాన్ని మరింత సులువుగా విశదీకరించేట్లు నేను, నా కుటుంబీకుల రచనలే అందుకు సాక్ష్యాలు. -ఎడిటర్

## మార్చి...నాడు! History... 'MARCH'!

**01 మార్చి**

❖ క్రీ.శ.1912లో అల్బర్ట్ బెర్రీ అనే వైమానికుడు విమానం నుంచి ప్యారాచూట్ సాయంతో కిందికి దూకాడు. చరిత్రలో తొలి ప్యారాచూట్ జంపింగ్ అది.

❖ క్రీ.శ.1969లో భారతదేశపు తొలి సూపర్‌ఫాస్ట్ రైలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను ఢిల్లీ-కోల్‌కతల మధ్య ప్రవేశపెట్టారు.

**02 మార్చి**

❖ క్రీ.శ.1949లో కనెక్టికట్(అమెరికా) రాష్ట్రంలోని న్యూమిల్‌ఫోర్డ్‌లో మొట్టమొదటిసారి ఆటోమేటిక్ విద్యుత్ వీధిదీపాలను ఏర్పాటుచేశారు.

**03 మార్చి**

❖ క్రీ.శ.1839లో భారతదేశంలో టాటా సామ్రాజ్యాన్ని స్థాపించిన జంషెడ్జీ నుస్సెర్‌వాన్జీ టాటా జననం.

**11 మార్చి**

❖ క్రీ.శ.2003లో ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

**12 మార్చి**

❖ క్రీ.శ.1993లో బాబ్రీ మసీదు విధ్వంసం నేపథ్యంలో ముంబయిలో మతఘర్షణలు చెలరేగాయి. నగర మంతటా జరిగిన బాంబు పేలుళ్లలో మూడు వందల మందికి పైగా మరణించారు. వేలసంఖ్యలో గాయపడ్డారు.

**13 మార్చి**

❖ క్రీ.శ.1940లో జలియన్‌వాలాబాగ్ దురంతానికి పరోక్ష కారకుడైన మైకెల్ డయ్యర్‌ను ఉద్దమ్‌సింగ్ (మహ్మద్‌సింగ్ ఆజాద్) లండన్‌లో కాల్చి చంపాడు.

**14 మార్చి**

❖ క్రీ.శ.1879లో సాపేక్షసిద్ధాంతాన్ని ప్రతిపాదించిన సుప్రసిద్ధ శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ జననం.

**15 మార్చి**

❖ క్రీ.పూ.44లో రోమన్ సామ్రాజ్యధినేత జూలియస్ సీజర్ బ్రూటస్ కుట్రకు బలయ్యాడు.

❖ క్రీ.శ.1952లో సిలావో (హిందూమహాసముద్రంలోని ఫ్రెంచ్ ద్వీపం రీయూనియన్‌లోని ఒక ప్రాంతం)లో ఒకేరోజు 1870మి.మీ. వాన కురిసింది. అప్పటికది ప్రపంచ రికార్డు.

## టిప్స్

➠ పచ్చిమిర్చి ఎక్కువగా ఉన్నప్పుడు.. బాగా ఎండబెట్టి పొడి చేయండి. ఈ పొడిని వంటకాల్లో వాడితే.. పదార్థాలు మంచి రుచిగా ఉంటాయి.

➠ ఫ్లాస్క్‌లో టీ మరకలు పోవాలంటే.. మూడువంతుల గోరువెచ్చని నీళ్ళు, ఒకవంతు బేకింగ్‌సోడాలో ముంచిన స్పాంజ్‌ని ఒక మూలగా పెడితే సరి.

➠ స్వీట్‌కార్న్‌ని ఉడికించేటప్పుడు అర చెంచా పంచదార కూడా వేస్తే రుచి బాగుంటుంది.

➠ సుగంధద్రవ్యాలను వెలుతురు తగలకుండా చల్లగా ఉండే ప్రదేశాల్లో నిల్వ ఉంచితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీలకు గల వివిధ పథకాలు



పాస్టర్ కె. సుందర్ రాజు

| క్రమసంఖ్య | కోర్సుపేరు | కాలపరిధి | అర్హత |
|---|---|---|---|
| 1 | నర్సింగ్ | 36నెలలు | ఇంటర్మీడియట్ |
| 2 | రిఫ్రిజరేషన్ మరియు ఎ.సి. మెకానిక్ | 12నెలలు | ఇంటర్మీడియట్ |
| 3 | రేడియో మరియు టి.వి.మెకానిక్ | 12నెలలు | ఇంటర్మీడియట్ |
| 4 | ఎలక్ట్రానిక్ గోల్డ్ షాపింగ్ | 3నెలలు | ఇంటర్మీడియట్ |
| 5 | థర్మాకోల్ ప్లేట్స్, కప్స్ తయారి | 3నెలలు | ఇంటర్మీడియట్ |
| 6 | స్క్రీన్ ప్రింటింగ్ | 1నెల | 5వ తరగతి |
| 7 | చీరల షాపింగ్ | 1నెల | 5వ తరగతి |
| 8 | నోటుబుక్కులు, ఫైల్ పాడ్స్ | 1నెల | 5వ తరగతి |
| 9 | కవర్లు ఫోల్డర్లు తయారీ | 1నెల | 5వ తరగతి |
| 10 | ఇంటి అటెండెంట్ | | |
| 11 | ఎలక్ట్రికల్ పనిముట్లు రిపేరు | 1నెల | 5వ తరగతి |
| 12 | బ్యూటీషియన్ | 6నెలలు | 10వ తరగతి |
| 13 | టై అండ్ డై | 1నెల | 10వ తరగతి |
| 14 | ఆఫ్‌సెట్ ప్రింటింగ్ | 6నెలలు | 10వ తరగతి |
| 15 | ఫొటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ | 3నెలలు | 10వ తరగతి |

**ఇ.** సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీ

ఈ సంస్థ ద్వారా ఈ క్రింది 2 వృత్తులలో 50 మందికి శిక్షణ ఇచ్చుటకు ప్రతిపాదించడమైనది.

1. సి.ఎ.డి/ సి.యస్.పి. మెషిన్ ఆపరేషన్ మరియు ప్రోగ్రమింగ్

2 ప్లాస్టిక్ ప్రాసెసింగ్ మిషన్ ఆపరేషన్

వీటి శిక్షణ ఐ.టి.ఐ పాస్ కావాలి. శిక్షణా కాలం 6 నెలలు. రూ.1000/- స్టయిఫండ్ ఇస్తారు.

***1. దుకాన్ మకాన్ నిర్మాణము కొరకు రుణ సదుపాయం :***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీలలోని పేద ప్రజలకు పట్టణ, గ్రామాలలో ఎవరికైతే సొంతముగా స్థలము- ప్లాట్లు ఉన్నవో అట్టి వారికి నివాసము మరియు వ్యాపారము చేసుకొనుటకు రూ. 55.000/- నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణ, ఆర్థిక సహాయము అందజేయుటకు దూకాన్, మాకాన్ స్కీములు పరిచయము చేయడమైనది. ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణ, ఆర్థిక సహాయము అందజేయుటకు దూకాన్, మకాన్ స్కీమును పరిచయము చేయడమైనది.

ఈ పథకము వారిలో కనీస అవసరాలైన నివాస గృహము మరియు వ్యాపార నిమిత్తము జీవనోపాధి కల్పించుటకు దోహద పడుతుంది.

అదియును కాక ఈ పథకము ముఖ్యోద్దేశ్యము మైనారిటీలో ఎవరైతే సొంతభూమి, పూరి గుడిసె ఉండి ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాధి కలిగించుటకు ఈ పథకము దోహదపడుతుంది.

**అర్హతలు:**

1. ఎక్కడయితే వ్యాపార స్థలమునకు రుణ సదుపాయము కల్పించబడునో ఆ స్థలము సరియైన టైటిల్ మరియు పట్టా లేక బహుమతి అయినచో రిజిష్టరు చేయించి ఉండవలెను.
2. అతను/ ఆమె తప్పనిసరిగా వ్యాపారము చేయుచుండవలెను.
3. అతను/ ఆమె మైనారిటీ వర్గమునకు చెంది ఉండవలెను.
4. అతను/ ఆమె రూ. 5.000/- అడ్వాన్సుగా తమ వాటా పెట్టే స్తోమత కలిగి ఉండవలెను.
5. ప్రభుత్వ ఆదేశముల ప్రకారము నియమ, నిబంధనలు కాలాను గుణంగా మార్చబడుచుండును.

2. సాంకేతిక, వృత్తి విద్య కోర్సులకు విద్యా ఋణ పథకము:

అల్ప సంఖ్యాకులలో ఆర్థికముగా వెనుకబడిన వర్గాలలో, వృత్తి పరమైన మరియు సాంకేతిక విద్య పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ.

ఈ పథకాన్ని జాతీయ అల్పపీడన సంఖ్యాక వర్గాల అభివృద్ధి మరియు ఆర్థిక సంస్థ న్యూఢిల్లీ వారి సహకారముతో అమలు జరుగుతున్నది.

**ఈ పథకం క్రింద సహాయం పొందుటకు కావలసిన అర్హతలు:**

1. లబ్దిపొందే వ్యక్తి అల్ప సంఖ్యాక వర్గాలకు చెందినవాడై ఉండాలని (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, పారశీకులు)
2. తండ్రి లేదా సంరక్షకుని సావత్సరిక ఆదాయం రూ. 24.000 లకు మించకుండా ఉండాలి.
3. వయస్సు 16-23 సం.లోపు ఉండాలి.
4. చేయదలచిన కోర్సులో దరఖాస్తు చేసుకొని గాని (లేదా) అడ్మిషన్ పొంది గానీ ఉండాలి.
5. స్త్రీలకు, వికలాంగులకు 30 శాతం ప్రాధాన్యత ఇవ్వబడును.
6. కేవలం మెరిట్ ఆధారంగా (మార్కుల శాతం) మాత్రమే ఋణాలు మంజూరు చేయబడును.

మరిన్ని వివరాలున్న **'నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'** పుస్తకం కావాలన్నా, పాస్టర్ సుందర్‌రాజుగారిని కలవాలన్నా....

**పాస్టర్ కె. సుందర్‌రాజు, ఫౌండర్ & ప్రెసిడెంట్ : ఆల్ క్రిస్టియన్ రైట్స్, స్వర్ణముఖి నగర్ (తెట్టు), శ్రీకాళహస్తి - 517 644**

# 'క్రైస్తవనాడు' పాఠకులకోమాట!

❑ ఇంటర్నెట్ బోధలు ❑ ఇతరుల గ్రంథాల జోళికెళ్తూ వాటిని నేర్పేబోధలు

బోధను గూర్చి బహు జాగ్రత్త కలిగియుండండి. దేవుని మనస్సుంది బైబిల్లో. దాన్ని తెలుపుటకు మనకు బైబిల్లోగల 66 పుస్తకాలే చాలు! కాబట్టే తగిన సమయమందు వాటిని ప్రపంచానికి అందించారు దేవుడు. మనలో చాలా మంది బోధకులు బైబిలును ప్రక్కన పెట్టేస్తూ రకరకాల 'కథలు' చెబుతూ దేవునికివ్వాల్సిన సమయాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. ఒకడట! అప్పుడట! అంటూ 'అట' కథలు బైబిల్లోగల దేవుని మనస్సుకి జోడిస్తున్నారు. బైబిల్లో 'కథలుండవు'. ఉపమానాలున్నాయి. కథలకు, ఉపమానాలకు వ్యత్యాసముంది. అది గమనించక దేవుడు వెర్రితనంగా చేసియున్నాడన్న ఈ లోక జ్ఞానాన్ని కనబరుస్తూ పనికిమాలిన దర్పం వొలకబోస్తున్నారు. బైబిలును మరింత ఎరిగేందుకు ఏంచేయాలన్న ఆసక్తి మీకుండాలి. దేవుడు మనకు చెప్పక మరచింది బైబిల్లో ఏమీ లేదు. దేవుడు మతిమరపు వారు కారు. దాన్ని మరచి మనలో అనేకులు బోధించుట బాధాకరం. బోధించుటకు మనమేం చేయాలో ప్రభువైన యేసుక్రీస్తు చెప్పారు.

**★ కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను అను 'వాక్యభావమేమిటో' మీరు నేర్చుకొనబోవుడని చెప్పెను.**

పై వాక్యం ద్వారా మనం నేర్చుకోవాల్సిందేంటో స్పష్టంగా యేసు చెప్పారు. వాక్యం యొక్క 'చరిత్ర' అనగా అది వ్రాయబడిన ప్రాంతం, కొలతలు, ఎత్తులు, పల్లాలు మొదలగునవి అవసరంలేదు. వాటి ద్వారా మనం పొందే మేలేంలేదు. మన ఆత్మలు దినదినం వర్ధిల్లి మన శరీరాల్ని దైవచిత్తానుసారంగా కడవరకు నడపాలంటే ఆ వాక్యాల 'భావమే' అవసరం. ఆ'భావం' సంపూర్ణంగా ఎరిగితే దేవుని మనస్సు ఆవిష్కారమౌతుంది. అందుకు చేయాల్సిందల్లా 'బైబిల్' ను మాత్రమే పరిశోధించాలి. ఆ వాక్య 'భావాలను' మాత్రమే ఎరగాలిగాని 'ఇంటర్నెట్' ను కాదు. దైవ చిత్తానుసారంగా 'బైబిలు' పరిశోధించక బోధించు వారందరు త్రోవతప్పి 'పోతారు'. ఘనులన్పించుకుని చెడిపోయినవారూ ఉన్నారు. చెడి 'పోయిన' వారు ఉన్నారు. జాగ్రత్త సుమా!

వాక్యాన్ని, దాని భావాన్ని ఎరుగని వారి ప్రవర్తనెలా ఉంటుందో కూడా యేసు చెబుతున్నారు. అదీ చదవండి...

**★ ... వాక్య 'భావము' మీకు తెలిసియుంటే నిర్దోషులను దోషులని తీర్పుతీర్చక పోదురు.**

చదివారుగా భావమెరుగక వాక్యాన్ని బోధించు వారందరూ దోషం లేని వారిని దోషులంటారు. ఇది పై వాక్యం ద్వారా దేవుడు మనకు నేర్పుతున్నది. కాబట్టి బైబిలును మరింత ఎరుగుటకు బైబిలును సంపూర్ణంగా పరిశోధించండి. పరిశీలనగా చదువుతూ వాక్యాన్ని మరోచోటున్న వాక్యంతో సరిపోల్చుతూ చదివి గ్రహించండి. ఇది దేవుడు పెట్టిన క్రమం. దీన్ని తోసిరాజని ఎవరిష్టం వచ్చినట్లు వారు బైబిలుకు భాష్యాలు చెప్పుట తగదు. వాక్య భావాన్ని వివరించాలి. ఎవరో ఇంటర్నెట్‌లో పెట్టినదాన్ని బట్టి వాక్యం ఎప్పుడు రాయబడింది, ఏ సం॥లో రాసారు, ఆ పేరుకి అర్థమేంటి తదితర అనవసర విషయాలు బోధించి సమయం వృథాచేయుట తగదు సుమా! మనకు అవసరమయ్యే ప్రతి పేరుకు, స్థలానికి మన భాషలో అర్థమేంటో దేవుడు బైబిల్లో వ్రాయించే ఉంచారు. ఆయన్నెరిగేందుకు అవి చాలు. వాక్యం మనల్ని బాగుచేస్తుంది. వాక్యంలో తెలుపబడిన లేక వ్రాయబడిన తాలూకా ప్రాంత చరిత్రంటూ ఇంటర్నెట్‌లో పెట్టిందేదైనా మనల్ని దైవికంగా బాగుచేయదు. మనకవసరం లేదు కూడా. వాక్యమే మనల్ని బాగుచేస్తుందన్నదానికి నిదర్శనం...

**★ ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను**

వాక్యం చెప్పేటప్పుడు ఆ వాక్య చరిత్ర తెలుపుటకంటే ఆ వాక్యాన్ని ఉపమానాలతో వివరించుట ఆత్మలను బలపరుస్తుంది. ఉపమానాలుగా మనచుట్టూ జరిగిన, జరుగుతున్నవే ఎన్నో ఉన్నాయి. యేసు అలానే బోధించారు. ఆయన తన బోధల్లో వాక్యానికి సంబంధించిన సమయ చరిత్రను, ప్రాంతాల చరిత్రను ప్రస్తావించలేదు. విశదీకరించనూలేదు. తానెరిగిందే అక్కడున్న వారికి నాడాయన చెప్పారన్నది గమనార్హం.

పాఠకులందరూ పై విషయాలను పరీక్షించాలని కోరుతున్నాం. తద్వారా దేవుని వాక్యంలో మరింత ఎదగాలని ఆశిస్తున్నా. అలాగే మీకు తెలిసిన లోతైన సంగతులున్నా మాకు వ్రాయండి. బైబిలుకు సంబంధించి మీరు వ్రాసిన ఆ సంగతులు మరెందరికో మేలు కలుగుటకై ప్రచురిస్తాం. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ...

బ్రదర్ -వై.కనకరాజు






తిమింగలాల్లో దాదాపు 400 జాతులున్నాయి.



❖ కుక్కల కన్నా పిల్లుల స్వరపేటిక సామర్థ్యం ఎక్కువ. పిల్లులు దాదాపు వంద రకాల శబ్దాలు చేయగలవు. కుక్కలు పదిరకాలుగా మాత్రమే మొరగగలవు.

❖ మన గొంతు భాగంలో ఉండే హోయిడ్ ఎముకకు శరీరంలో మరే ఎముకతోనూ సంబంధం ఉండదు.

❖ 1929 నుంచి 1954 దాకా ఆస్కార్ పురస్కార ప్రధానోత్సవాన్ని గురువారం సాయంత్రం నిర్వహించేవారు. ఇప్పుడా వేడుకలు ఆదివారం సాయంత్రం జరుగుతున్నాయి.



❖ సౌందర్యరాశి దేవతగా పేరొందిన క్లియోపాత్రా తండ్రి పేరు టాలెమీ.

❖ సీసా మూతలు బిగించేందుకు వినియోగించే కార్క్(బెండు)ను ప్రపంచంలో మూడు దేశాలు మాత్రమే తయారు చేస్తాయి. అవి... స్పెయిన్, పోర్చుగల్, అల్జీరియా.




తొలినాళ్లలో కోకా ఆకులు, కోలా పప్పులు(నట్స్) ఉపయోగించి చేసేవారు కాబట్టి కోకాకోలాకు తయారీదారులు ఆ పేరు పెట్టారు.

❖ సూర్యుడి కైవారం ఉదాహరణకు ఆరడు గులు అను కుంటే... అప్పుడు మన భూగోళం పరిమాణం ఆవగింజతో సమానం.

❖ అమెరికన్ పదిడాలర్ల నోటుకు సా బక్, ఎక్స్ నోట్, ఎల్లో, టెన్‌స్పాట్, టెన్నర్, అలెగ్జాండర్, అలెక్స్, అల్, హామిల్టన్... ఇలా తొమ్మిది ముద్దు పేర్లున్నాయి.

❖ ఒకటి నుంచి పది దాకా అన్ని అంకెలతోనూ నిశ్శేషంగా భాగించడానికి వీలయ్యే సంఖ్య 2,520.

❖ కుడిచేతివాటం వారు తినేటప్పుడు ముద్దను నోట్లో కుడివైపున నములుతారు. ఎడమచేతి వాటం అయితే ఎడమవైపున నములుతారు.

❖ ఆంగ్లంలో స్వర్ణకారులను 'గోల్డ్‌స్మిత్', ఇనుప వస్తువులను తయారుచేసేవారిని 'బ్లాక్‌స్మిత్' అన్నట్టుగా తుపాకుల తయారీదారుల్ని 'గన్‌స్మిత్' అంటారు.

❖ తేనెటీగలకు కంటి మీద కూడా వెంట్రుకలు ఉంటాయి.

❖ మనకి చైత్రమాసం లాగా యూదుల తొలినెల నీసాన్.

❖ 'నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్' లోగోలో ఛాయామాత్రంగా కనిపించే క్రీడాకారుడు జెర్రీవెస్ట్.

❖ మానవదేహంలో ఒకవైపు మాత్రమే శరీరభాగానికి అతుక్కుని ఉండే ఒకే ఒక కండరం నాలుక.

❖ 'స్నోవైట్ అండ్ సెవెన్ డ్వార్ఫ్స్' కథలో ఏడుగురు మరుగుజ్జులకి నాయకుడు డాక్. వారిలో అతనొక్కడికే కళ్లజోడు ఉంటుంది.

❖ కంబోడియాలోని టోన్లే శాప్ నది ఏడాదిలో ఆర్నెల్లు ఉత్తరానికీ మరో ఆర్నెల్లు దక్షిణానికీ ప్రవహిస్తుంది.

❖ యూరప్‌లో ఒకప్పుడు సిఫిలిస్ వ్యాధిని గ్రేట్‌పాక్స్‌గా వ్యవహరించేవారు.

❖ రోజా తాగిస్తే పందులు కూడా మద్యానికి బానిసలవుతాయి.

1950లో చంద్రుడిమీద అణుబాంబు వేసేందుకు అమెరికా ఒక రహస్య ప్రణాళిక రూపొందించింది. దీనికి వారు పెట్టుకున్న పేరు 'ప్రాజెక్ట్ ఎ119'.





## చాకిరేవు

-ఎడిటర్



# ఇది 'క్రైస్తవనాడు' నైజం! ముమ్మాటికది నిజం!!

దేవుని పేరు చెబుతూ ఆస్తులు కూర్చుకుంటూ ఆత్మల రక్షణ విషయం మరచినవారెందరో. తమకిష్టమైనట్లు బోధిస్తూ అదే దేవుని బోధని నమ్మిస్తూ పబ్బం గడుపుకునే వారు మరికొందరు. అమాయక విశ్వాసులను, కాపర్లను, నాయకులను కూడా దేవుని పేరున రకరకాల మోసాలు చేస్తూ విలాసాలు వెలగబెడుతున్న వారూ ఉన్నారని వింటున్నాం. అట్టి వారందరూ దేవునికి వ్యతిరేకులు.. దైవద్రోహులు కూడాను! అట్టి వారిలో అనేకులు బైబిల్లో దేవుడు చెప్పమన్నవి గ్రహించక వీరిష్టానుసారం ప్రవర్తిస్తూ మతకల్లోలాలు సృష్టించేందుకు కారకులౌతున్నారనీ విన్పడుతోంది. ఇలాంటివెన్నో 'క్రైస్తవనాడు' దృష్టికి పాఠకులు, విశ్వాసులు, వాక్యాసక్తులు తెస్తూనే ఉన్నారు. అట్టి వారి బండారాన్ని అందరి దృష్టికి తెచ్చి సరిచేయుటకు ప్రయత్నించుటే 'క్రైస్తవనాడు' నైజం. ఇది ముమ్మాటికి నిజం. అందుక్కారణమైన వాక్యమిదే...

★ **అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి...**

దేవుని మాటే క్రమము. అందుకు విరుద్ధమైన బోధ, జీవనం అక్రమం. కాబట్టే అట్టి వారికి బుద్ధిచెప్పే వ్రాతలే 'క్రైస్తవనాడు'లో మీరు చదువగలరు. మేమేం వ్రాసినా అందుకు అనుకూలంగా జీవిస్తూ వాటినే వ్రాస్తాం. అందుకే మా వ్రాతలెట్టివో 'మా జీవనమట్టిదే' అని నిర్భయంగా ప్రకటించుకోగలుగుతున్నాం. కావాలంటే 'వచ్చి చూడుడి' అని కూడా అనగలుగుతున్నాం. మా బోధ ఒకలా.. బ్రతుకులో మా బాధ ఒకలా ఉండదు. ఇహమందున్న ధన సంపాదన, ఆస్తులు, అంతస్థులు, చరస్థిరాస్థులు క్రీస్తులో మాకు తృణప్రాయం. ఇది క్రైస్తవ నైజం. యేసుక్రీస్తు, ఆయన శిష్యులు మనకు నేర్పిన, చూపిన మాదిరది. దాన్నే 'క్రైస్తవనాడు' అనుసరిస్తుంది. ఆచరణలో చూపుతుంది.

నేనైనా, నాబిడ్డలైనా వ్రాసినవన్నీ దైవచిత్తాను సారమైనవే. అందు మీకేవైనా బైబిలుకు వ్యతిరేకంగా అన్పిస్తే అందరి మేలుకొరకు వెంటనే తెలియజేయండి. మరింత వివరణ ఇస్తాం. సత్యమేంటో అందరూ ఎరుగుతారు. **వాక్యానికి భిన్నంగా ఎవరు బోధించినా వారు మారాల్సిందే గాని వాక్యం మారదు.** ఈ సంగతి బాగుగా ఎరిగిన కుటుంబం మాది. దాన్ని మేమెల్లప్పుడూ గౌరవిస్తాం. అందరూ అలా గౌరవించాల్సిందే. దేవుని యెదుట అనగా వాక్యము యెదుట తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చించబడునన్న దేవుని మాట అట్టివారందరి యెడల నెరవేరి వారిని ఘనపరుస్తుంది. అందు మనందరం ఉండాలన్నదే మా ప్రగాఢమైన కోరిక. దేవుడు మా కోరికను తీరుస్తారన్నది మా నమ్మకం. అట్టి దేవుని మనం కలిగి ఉన్నందుకు 'దేవునికి స్తోత్రము'. -ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

**దేవుడెప్పుడూ ఉంటారు. వ్యక్తులెప్పుడు పోతారో తెలియదు. వ్యక్తుల్ని ఆరాధించకండి.. వారిని ఫాలో అవకండి! దేవున్ని మాత్రమే ఆరాధించండి.. వాక్యాన్ని మాత్రమే ఫాలో అవండి!!**

# 'క్రైస్తవనాడు' అక్షరం... దేవుని ఆయుధం!

'క్రైస్తవనాడు'ది అలుపెరుగని అక్షరం. దుర్బోధకులెంతటి వారైనా వెరువని అక్షరం. క్రీస్తులో నిర్భయ జీవితానికి దర్పణం. వాక్యాసక్తులకు దైవాత్మ సాక్షాత్కారం. దుర్బోధకులకు, అక్రమకారులకు కలవరం. క్రైస్తవులను మరింత బలపర్చేందుకు వాక్యంలో ఉన్నదున్నట్లు తెలిపే జ్ఞానసాగరం.. ఇంకా ఎన్నో ఎన్నెన్నో ఆధిక్యతలు దేవుని దయవల్ల, మనుష్యులదయ వల్ల 'క్రైస్తవనాడు'కు వచ్చుచుండుట మాకేగాక పాఠకులందరికి 'ఆశీర్వాదకరం'. అందుకు 'దేవునికి స్తోత్రము'.

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఎడిటర్ కుటుంబీకుల రచనల వాక్యానుసారాలు. కాదన్నవారు విశాఖ కార్యాలయానికి వ్రాయండి. తగు విధంగా స్పందించి 'సత్యము' వైపే మొగ్గుచూపుతాం. అదే దేవునిలో మనకు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. ఇంకెందుకాలస్యం? వ్రాయబడినవి నమ్మండి లేదా తక్షణం స్పందించండి. మా కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో ప్రార్థించమనవి! - *బ్రదర్ వైకెయార్*

# వీరికో న్యాయం! విశ్వాసులకో న్యాయమా?!

**మ**నలో టివి బోధకులైనా, మరేరకం బోధకులైనా, కాపర్లైనా వారిలో అనేకులు ఇలా ఉన్నారు. విశ్వాసులకు కష్టాలొస్తే దేవున్ని ప్రార్థించండని చెబుతుంటారు. అవకాశమున్నా వారి కష్టనష్టాల్లో పాలుపంచుకోరు. విశ్వాసులేమో వీరికి చెబితే తమకు కొంతైనా ఆదరణ దొరుకుతుందని భావిస్తుంటారు. విశ్వాసులయెడల అట్టి ఆదరణ మచ్చుకైనా కనబర్చరు. దేవున్ని ప్రార్థిస్తే దేవుడే మీ బాధలు తీరుస్తాడనీ చెబుతుంటారు. అదే వీరి అవసరాలకైతే మాత్రం విశ్వాసులపై ఆధారపడతారు. తమ ఫోన్‌నెంబర్లను, బ్యాంకు అకౌంట్ నెంబర్లను ఇస్తుంటారు. ప్రభువు మిమ్మల్ని ప్రేరేపించినకొలదీ డబ్బు పంపమంటుంటారు. విశ్వాసులకు చెప్పిన సూత్రం వీరికి వర్తించదా? వీరు కూడా దేవునికే ప్రార్థించవచ్చు కదా? ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే... డబ్బు పంపమన్నది కష్టాల్లోనున్న విశ్వాసులను కాదని, ధనవంతులైన విశ్వాసులనేనన్న జవాబిస్తూ తప్పించుకోజూచుటకు అట్టి బోధకులు వెనుకాడరు. అందువల్ల అట్టివారి యెడల జాగ్రత్తగా ఉండాలని బైబిల్లో పట్టున్న వారు కోరుతున్నారు.

**అవునా? కాదా?**

**యూట్యూబ్‌లో ఇస్లాం బోధకులు షఫీ బోధలపై బ్రదర్ వైకెయార్ స్పందన ఇకపై వరుసగా...**

# ఆ ప్రవక్త ఎవరు?

కొందరు ముస్లిం బోధకులు 'ఆ ప్రవక్త' అంటే వారి ప్రవక్త మొహమ్మద్ అంటూ బైబిల్లో వ్రాయబడిన 'ఆ ప్రవక్త'ను గురించి చెబుతున్నారు. అది తప్పని క్రైస్తవులందరూ గ్రహించాలి. వారి బోధలవల్ల గలిబిలికి లోనుకారాదని 'వాక్యాసక్తులను' కోరుతున్నాం. వచ్చే నెలనుంచి ఆయా బోధలపై 'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ సంపూర్ణంగా వివరించనున్నారు. తప్పక చదవండి. మీకు వీలున్నంత మట్టుకు అందరితోను ఆ విషయాలను పంచుకోండి. మీ ప్రాంతంలో అలా బోధించే ఇస్లాం బోధకులకు ఆయా వివరాలను అందించండి. బైబిలుపైప్రశ్నలకు, తిరిగి ప్రశ్నించలేని విధాన మన వైకెయార్ ఇచ్చే వివరణలెన్నో ఇప్పటికే పాఠకులు చదివారు. అవీ చదవాలని కోరుతున్నాం. - *క్రీస్తునందు సహోదరులు, విశాఖపట్నం.*

**లోకోక్తులు:** ✺ తన ఆశలకూ శక్తి సామర్థ్యాలకూ మధ్య ఉన్న అగాధాన్ని అర్థం చేసుకున్నవాడు సుఖపడతాడు.

✺ విజయాలు సాధించే వ్యక్తిగా కాదు, విలువలు తెలిసిన వ్యక్తిగా పేరు తెచ్చుకోవడం ముఖ్యం

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

**పారంపర్యాచారములను పాటించుటలేదంటూనే ఆచారాలను పాటిస్తున్న క్రైస్తవులెందరో క్రీస్తు శ్రమదినాలంటూ పారంపర్యాచారంగా నేటికీ కొనసాగుతున్న ఉపవాసాలు! ఆ దినాల్లో మాంసాహారం ముట్టరని తెలుస్తోంది. ఇత్యాదివెన్నో సంగతులు వింటుంటాం.**

**ఏది సత్యము.. ఏదసత్యము?**

**వాక్యానుసార వివరణలతో మీ ముందుకు... రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో... - వై.ఎల్. రవిరాజు**

# వారు పంచిరి - వీరు ఉంచిరి

చరస్థిరాస్తులు అమ్మి ఆ సొమ్మును అపోస్తలుల పాదాలయొద్ద నాడున్న వారు 'ఉంచిరి'. ఆ సొమ్మును అక్కరగల వారి 'అందరికి' వారివారి అక్కరకొలదీ వారు 'పంచిరి'. ఇది బైబిల్ ద్వారా దేవుడు మనకు చూపిన మాదిరి.

మరి, నేడో?! అలా సేవకివ్వబడుతున్న సొమ్ముతో ఎవరికివారు తమ ఆర్థిక సామ్రాజ్యాలను స్థిరపరుచుకొంటున్నారు..'పోతున్నారు'. ఆ విధంగా ఆ 'సొమ్మును' తమయొద్దే ఉంచుకొంటున్నారు. అందుకే మనలో అనేకులు నాడున్న అపోస్తలులను గురించి, నేడున్న కొందరి సేవకులను గురించి మాట్లాడుతూ... 'వారు పంచిరి-వీరు ఉంచిరి' అంటున్నారు. సేవకివ్వబడిన సొమ్మును గురించి దేవునికి సక్రమలెక్క అప్పగించాలని, లేకుంటే సర్వనాశనం తప్పదనీ చర్చించుకుంటున్నారు.

**'వారుచూపిన మాదిరి'** మరువకండి!

**క్రీస్తు, అపోస్తలుల బోధే 'క్రైస్తవనాడు'ది. బోధే కాదు.. ఆచరణ కూడాను. 'క్రైస్తవనాడు' చెప్పే బోధ భావం బైబిల్లో మీకు వాక్యరూపాన అగుపడుతుంది.**

***లోకోక్తులు:*** ❋ ఎప్పుడూ ఎదుటివారిని మోసం చేయాలని చూడకు, ముందు నీవే మోసపోగలవు.-స్వామీ వివేకానంద

❋ పుస్తకాలు మాత్రమే చదివితే చాలదు. వాటితోపాటు మనుష్యుల్ని కూడా చదవడం నేర్చుకో. అన్నిటి కంటే ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో. -క్వార్లెస్

❋ నిన్నెవరూ ప్రేమించకుండా ఉన్నట్లయితే అది తప్పకుండా నీ తప్పే అని తెలుసుకో. -డా.డ్రిడ్జ్

❋ 'ప్రేమ' యుద్ధం వంటిది. మొదలుపెట్టడం చాలా సులభం. కాని ముగించడం చాలా కష్టం. -టాల్‌స్టాయ్

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


## ముత్యాల సరాలు పేదలను ప్రేమించు

నేను చూశాను ఆకలితో అల్లాడి మర్రిచెట్టు క్రింద మరణించిన ముసలివాణ్ణి. వంతెన క్రింద నిండు చూలాలు ప్రసవించి ప్రాణం కోల్పోయిన దృశ్యాన్ని, తల్లి లేక తండ్రి లేక ఏడుస్తూ ఏడుస్తూ ముంజేతుల కల్లు తుడుచుకుంటూ మురికి కాలవ ప్రక్కన నిద్రించిన మూడేళ్ళ పసిబాలున్ని, క్షయగ్రస్త భార్య ఇక బ్రతకదని డాక్టర్లు చెప్పినప్పుడు మణికిపోయిన అశక్త చిన్న ఉద్యోగిని, నేను చేశాను. మూర్తీభవించిన దైన్యాన్ని, హైన్యాన్ని శవాకార వికారుల్ని. ఈ భాదామయ గాదల్ని వినేదెవరు, పేదల కుదార్తి తీర్చేదెవరు. ఇలా చదువుకుంటూ పోతే వెంటనే గుర్తుకు వచ్చేది, గుర్తు రావల్సింది క్రొత్త నిబంధనలోని (బైబిల్లో భాగం) వాక్యాలు : "దయగలవారిని దేవుని దయ దొరుకుతుంది," "నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో ఇతరులను, పేదవారిని, అలా ప్రేమించు." "అనాదల్ని వితంతువులను కష్టాలలో ఆదుకో". మానవ కళ్యాణం కోసం శిలువపై ప్రాణాంలర్పించిన యేసు జీవిత చరిత్రకూడా ఉండే ఆ క్రొత్త నిబంధన కోసం వ్రాయండి (564 పేజీలు) ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

***ఇదీ అడ్రసు***
***పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,***
***విశాఖపట్నం-13.***

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!





## టిప్స్

➠ క్యాబేజీ వండేటప్పుడు అందులో చెంచా నిమ్మరసం కలిపితే కూర వాసన రాకుండా ఉంటుంది.

➠ వంట నూనే నిల్వ ఉంచిన డబ్బాలో రెండు లవంగాలు వేస్తే మంచి వాసన వస్తుంది.

➠ బాగా పండిన టమాటాలు పగిలిపోకుండా ఉండాలంటే ఉప్పు నీళ్లల్లో వెయ్యండి.

➠ నిమ్మరసం మిగిలిపోతే అందులో కొద్దిగా ఉప్పువేసి ఫ్రిజ్‌లో ఉంచండి. రెండు మూడు రోజులు వాడుకోవచ్చు.

➠ వంటగది గట్టుమీద జిడ్డు తొలగించాలంటే కాస్త వంటసోడా చల్లి పీచుతో రుద్ది కడిగితే శుభ్రపడుతుంది.

➠ పుల్లవాసన వస్తుంటే పాలు విరిగిపోతాయన్న మాట. ఆ పాలను కాచేటప్పుడు కొద్దిగా వంట సోడా వేస్తే పాలు విరగవు.

➠ ఎండాకాలం పాలు విరిగిపోకుండా ఉండాలంటే పళ్లెంలో నీరుపోసి పాలగిన్నెను అందులో ఉంచాలి.

➠ చెంచాడు నూనెగాని, నెయ్యిగాని వేస్తే కందిపప్పు త్వరగా ఉడుకుతుంది.

➠ ఉల్లిపాయలు త్వరగా వేగాలంటే చిటికెడు పంచదార వేయాలి.

➠ చిన్నపిల్లలకు తలస్నానం చేయించేటప్పుడు కళ్లచుట్టూ కొద్దిగా వ్యాజలిన్ రాయండి. ఇలా చేస్తే షాంపూ కళ్లల్లో పడకుండా ఉంటుంది.

# క్రీస్తును గూర్చిన ప్రవచన నెరవేర్పులు

| క్ర, సం. | ప్రభువైన మెస్సీయా(యేసుక్రీస్తు ను గూర్చిన లేఖనాంశము | పాతనిబంధన యందలి లేఖన భాగము(ప్రవచనము) | నూతన(క్రొత్త) నిబంధనలలో సంబంధిత లేఖన నెరవేర్పు |
|---|---|---|---|
| 1. | మెస్సీయ ఎముకలు విరుగగొట్ట బడవు. | నిర్గమాకాండము 12:46 | యోహాను 19:31-36 |
| 2. | మోషే వంటి ప్రవక్త | ద్వితియో.కా. 18:15,18,19 | యోహాను 7:40 |
| 3. | మెస్సీయ పునరుత్థానం | కీర్తనలు 16:10 | అపో.కా 2:22-32, మత్తయి28:1-10 |
| 4. | సిలువ మరణం | కీర్తనలు 22:14,16,17 | మత్తయి27:31, మార్కు 15:20,25 |
| 5. | పరిహసించ బడుట | కీర్తనలు 22:7,18 | మత్తయి 27:39-44, లూకా 23:11,35 |
| 6. | వస్త్రాల కొరకు చీట్లు | కీర్తనలు 22:18 | మత్తయి27:35 యోహాను19:23,24 |
| 7. | మెస్సీయను అప్పగించిన శిష్యుడు | కీర్తనలు 41:9 | మత్తయి26:14-16,47-50 లూకా 22:19-23 |
| 8. | మెస్సీయకు చేదు చిరక- ద్రాక్షా రసము నిచ్చుట | కీర్తనలు 69:21 | మత్తయి 27:34 యోహాను 19:28,30 |
| 9. | దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడగుట | కీర్తనలు 110:1 | మార్కు16:19, లూకా24:50,51 |
| 10. | మెస్సీయను స్వజనులు తృణీకరించుట | కీర్తనలు 118:22, జెకర్యా9:9 | మత్తయి21:1-9 అపో.కా.4:1-12 |
| 11. | కన్యకు జన్మించుట | యెషయా7:14 | మత్తయి1:18-25, లూకా1:26-38. |
| 12. | శత్రువులు కొట్టుట,ఉమ్మివేయుట | యెషయా 50:6 | మత్తయి26:67, 27:30. |
| 13. | లోకపాపము నిమిత్తం యజ్ఞమరణం | యెషయా 53:5,6,8 | యోహాను1:29,11:49-52 అపో.కా.10:43,13:38,39. |
| 14. | నేరంమోపే వారి ముందు మెస్సీయ | యెషయా 53:7 | మత్తయి27:12-14, మార్కు15:3-4, లూకా23:8-10 |



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి

# సంచలనం! పిల్లలు పాపులు కారు

ఫిబ్రవరి 16-29 'క్రైస్తవనాడు'లో ఇచ్చిన 'పిల్లలు పాపులు కారు' అన్న వివరణపై అనేకులు తమ స్పందనను తెలిపారు.. ఆశ్చర్యచకితులయ్యారు. అట్టి స్థితి మాకిచ్చిన 'దేవునికి స్తోత్రము'. బైబిలును మేము ఇంతగా ఎరుగుటకు ఇప్పటికెందరో అధ్యాపకులనుగా దేవుడిచ్చారు.. ఇకపైనా ఇస్తూనే ఉంటారు. ఇది మా కడవరకు సాగాల్సిందే.

★ ***క్రీస్తుయేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను ..... నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలుసుకొని, వాటియందు నిలకడగా ఉండుము.***

గత 'క్రైస్తవనాడు'లో "పిల్లలు పాపులు కారు' అన్న వివరణలో దావీదుచే పలుకబడిన వాక్యం..! నేను పాపములో పుట్టినవాడను.. పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెనన్న వాక్య వివరణ విశాఖలోనే ఉన్న ప్రముఖ క్రైస్తవ బోధకులు పి.డి.సుందర్రావు ఓ పుస్తకంలో వ్రాసారు. పాపం'లో' పుట్టగలం కాని పాపం'తో' పుట్టలేమని, 'లో'కి 'తో'కి గల బేధం, తద్వారా వచ్చే అర్ధం గ్రహిస్తే ఆశ్చర్యమే. అలాగే చిన్న పిల్లలు పాపులైతే పరలోకరాజ్యం పాపులతో నిండుతుందా? అని ఇస్లాం బోధకులు బ్రదర్ షఫి ప్రశ్నించింది యూట్యూబ్‌లో చూచిందే. ఈయన, ఈయన శిష్యులు బైబిలుపై ఎన్నో విమర్శలు ఆ సైట్లో చేస్తుంటారు. దేవుని జ్ఞానం నేర్చుకొంటూ అనేకులకు తెలిపేందుకు అవకాశమున్నంత మట్టుకు అన్నిరకాల బోధలు వినాలి. అందు తన మన తారతమ్యాలుండరాదు. విన్నవి బైబిల్లో ఉన్నవా లేవాయని పరీక్షించాలి. ఉంటే మరింత మందికి దాన్ని చేరవేయాలి. లేకుంటే అవి చెప్పిన వారిని బైబిలును బట్టి నిలదీయాలి. వారికి తెలియజేయాలి. తగు విధంగా జవాబిచ్చి నోరుమూయించాలని బైబిల్లో చదువగలం. అలాగే మనం ఎవరి దగ్గర ఏ దైవిక విషయాలను నేర్చుకున్నామో ఆయా విషయాలను మనం ఇతరులరకు తెలిపేటప్పుడు వారి పేర్లను చెప్పుట మంచిది. అది బైబిలుకు అనుకూలం కూడాను. అందుకు రుజువుగా బైబిల్లోగల దేవుని మాటను చదవండి..

★ ***తమ 'జతవాని' యొద్దనుండి 'నామాటలను'(దేవుని మాటలను) దొంగలించు ప్రవక్తలకు నేను విరోధిని.***

పై లేఖనాన్ని బట్టియే నా వినికిడిలో ఎవరేమర్మగర్భ విషయాలు చెప్పినా ఆనందిస్తాను. దాన్ని అనేకులకు తెలిపేటప్పుడు వారి పేర్లు చెప్పక మానను. అందువల్ల నా విలువ తగ్గిపోతుందని గాని, వారికి గొప్పదనం ఆపాదించబడుతుందని గాని భావించను. నేనలా చెప్పుట దేవుని మాటను ఆచరణలో చూపుటే. అది అందరికి మేలుచేస్తుంది. తద్వారా సహోదరుల్లో ఒకరియెడల ఒకరికి ప్రేమాభిమానాలు మరింత పెరుగుతాయి. 'మంచిని చెప్పు.. చెడుని ఖండించు' ఇది అందరికి ఆమోదయోగ్యమైన మాట. దాన్ని శిరసావహించుట మన మన కనీస ధర్మం.

---

### రిఫరెన్సులు వేయకపోవుటకు కారణం...

**★ వివేకి అయినవాడు తన విద్యను దాచి పెట్టును.**

**గమనిక : పై వాక్యాన్ని బట్టియే 'క్రైస్తవనాడు'లో ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణల్లోగల బైబిలు వాక్యాల రిఫరెన్సులు వేయుటలేదు. బైబిలే మాకున్న బలం. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఆసక్తి ఉన్నవారు విశాఖ కార్యాలయానికి ఉత్తరం వ్రాస్తే రిఫరెన్సులు తెలుపగలం. *- ఎడిటర్***

***లోకోక్తి***

**❋ ఆలోచనకు కార్యరూపం ఇవ్వటం ప్రధానం. లేకుంటే ఆలోచన ఆలోచనలాగే మిగిలిపోతుంది. - గౌతమబుద్ధుడు.**

## సంచలనం! ఆదరణకర్త / పరిశుద్ధాత్మ అంటే ఎవరు?

**(ముస్లింల ప్రవక్త మొహమ్మద్ కాదని గత పేపర్లో చెప్పాం)**

**వచ్చే 'క్రైస్తవనాడు' లో కొందరు ఇస్లాం బోధకులకు మరలా చెక్ పెట్టనున్న బ్రదర్ వైకెయార్ ఆశ్చర్యకర వివరణ చదవండి.. చదివించండి. వీలున్నంతమట్టుకు అనేకులతో పంచుకోండి. వాక్యంల్లో ఉన్నట్లు అజ్ఞానంగా మాట్లాడువారి నోళ్లు మూయించండి!**

# థెస్సలొనీకయులకు...

గత 'క్రైస్తవనాడు' పేపర్లో యంగ్ హోలీటీం (రాజమండ్రి) నాయకులు డా.జాన్‌వెస్లీ గారి బోధకు సంబంధించి ఓ ప్రకటన ఇచ్చాం. దానిపై క్రైస్తవులనేకులు స్పందించారు. ఆయా వివరాలే గాక దానిపై మరింత లోతైన విశ్లేషణ రాబోవు క్రైస్తవనాడుల్లో తప్పక ఇవ్వగలం. స్థలాభావాన్ని బట్టి ఇప్పుడు ఇవ్వలేకున్నాం. పాఠకులిది గమనించాలని కోరుతున్నాం.

ఇక్కడో విషయం చర్చించాలి... మనలో చాలా మంది బోధకుల బోధలను గురించి కాపర్లలోను, విశ్వాసుల్లోనూ గలిబిలి కనబడుతుంది. మా బోటి వారు ఎదురైనప్పుడు వారు ఆ విషయాలపై పలురకాలుగా తమ వాదనను మాకు వినిపింపజేస్తుంటారు. మమ్మల్ని వాటిపై వివరణ కోరుతుంటారు. అందుక్కారణం... బైబిల్లో అనేకులు లేవనెత్తుతున్న ప్రశ్నలు, సందేహాలకు తిరిగి ప్రశ్నించలేని విధంగా జవాబులిస్తున్న 'క్రైస్తవనాడు' పై గల మక్కువే!

'క్రైస్తవనాడు' ఇటువంటి వాటన్నిటిపై తప్పక స్పందిస్తుంది. ఆయా వివరణలు ప్రచురిస్తుంది. ఆ వివరణలపై వారిచ్చే ఖండనలనైనా, వివరణలనైనా ప్రచురిస్తుంది కూడాను. బైబిలును బట్టి మరింత విశ్లేషణ చేస్తుంది. ఎవరి బోధనలైనా బైబిలుకు భిన్నంగా ఉంటే సరియైన బోధేంటో కూడా వివరిస్తుంది. ఎవరి బోధైనా బైబిల్లోగల మరో వచనానికి భిన్నంగా ఉండరాదు. బైబిలును బట్టి మరో ప్రశ్న లేక సందేహాన్ని రేకెత్తించకూడదు. ఇది క్రైస్తవులందరికీ వర్తిస్తుంది.. బోధకులు 'లోకంలో' ఎంతటి వారిగా గుర్తింపబడినా! వారి బోధయెడల జాగ్రత్త కలిగుండాలి. తప్పుడు బోధ ఎవర్నైనా దైవోగ్రతకు పాత్రుల్ని చేస్తుంది.

## ఆధారాలు లేకుంటే దేవున్ని నమ్మరా?!

### క్రైస్తవులు నమ్మాల్సింది చారిత్రక ఆధారాలనా? దేవుని వాక్యాన్నా?

- **చరిత్రలో ఆధారాలుంటేనే దేవుని వాక్యాన్ని నమ్మాలా? ఆధారాలు లేకుంటే నమ్మాల్సిన అవసరం లేదా?**
- **క్రైస్తవులు దేవుని వాక్యాన్ని నమ్మితే చాలు. ఆ వాక్యాన్ని బట్టి దేవుడు మనల్ని బలపరచి ఘనపరుస్తారేగాని ఎట్టి పరిస్థితుల్లోను సిగ్గుపడనివ్వరు. ఇది నమ్మాల్సిన నిజం!**

నోవహు ఓడ, యెరుషలేము గోడ తదితర నిర్మాణాలు, విషయాలు బయల్పడితేనే యేసుని నమ్మాలా? దేవుని ఆరాధించాలా? అవి లేకుంటే నమ్మరాదా? ఆలోచించాలి. అవి బయలుపడ్డాయో లేదో మనకనవసరం. బయలుపడ్డాయని తెలిసిన కాలానికి మునుపు అనేకులు దేవుని నమ్మారుగదా. అసలింతకు ఆధారాలు ఎవరికి కావాలి? అవిశ్వాసులకు కావాలి. విశ్వాసులైతే చూడక నమ్మాలి. ఇందుకు సాక్ష్యం తోమా సంగతే! విశ్వాసానికి మూలం కేవలం దేవుని వాక్యమే. ఆ వాక్యానికి తగిన ఆధారాన్ని ఆయా కాలాలు, సమయాలను బట్టి బయల్పరుచుట దేవునికి తగును. అది మన పని కాదు. మన పని సువార్త ప్రకటించుటే. అవసరాల్లో ఉన్నవారికి సహకరించాలి. ప్రభువు చేసిన, చూపిన మాదిరి ఇదే. ఆ మాదిరే అపోస్తలులు ఆచరించారు. మనమూ అదే చేయాలి. - బ్రదర్ వై. కనకరాజు

# 'ఇంటర్నెట్' బోధకులు

ఇది గ్రహించాలి!

**❑ బోధకు లోటేంటి?! ❑ బోధకు - బైబిల్ చాలు**

**❑ ఉపమానాలకు - లోకము, అందు జరిగిన.. జరుగుతున్న 'యథార్థ సంఘటనలే' చాలు ❑ చమత్కారముగా కల్పించిన కథలు అవసరం లేదు.**

'ఇంటర్నెట్'లో వెదకి, చదివి, అనవసరమైన చరిత్ర చెబుతూ అవసరమైన వాక్యభావాన్ని తెలుపని బోధకులున్నారు. ఈ విషయమై మీకు అనుమానముంటే వారు చెప్పిన బోధ ఇంటర్నెట్‌లో సెర్చ్ చేస్తే మీకే కన్పడుతుంది. ఆ విధంగా వారొజ్ఞానులమన్నట్లు 'యువత' ను భ్రమపరుస్తూ తద్వారా వారి కుటుంబాలనూ ఆకర్షిస్తుంటారు. వారి యెడల బహుజాగ్రత్త కలిగుండాలి. వారి ఆస్తులు పెరుగుటకు మీ అమాయకత్వం కారణం కారాదని యువతీయువకులకు తెలియజేయాలని కోరుతున్నారెందరో. ఆ కోరిక సహేతుకమైనదేనన్న వారూ మరెందరోగలరు. 'ఇంటర్‌నెట్' బోధకుల బండారం 'క్రైస్తవనాడు' బయల్పరచాలనీ కోరుతున్నారు. అందుకు తగిన జ్ఞానం, సత్తా 'క్రైస్తవనాడు'కుందన్నది మా నమ్మకమంటున్నారు. అందుకోసం ప్రార్థిస్తామనీ ప్రేమతో మాకు చెబుతున్నారు.



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*